31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

శనివారం 06 జూన్ 2026 పేజీలు : 8

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**జగిత్యాల ప్రతినిధి , జూన్ 5 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జగిత్యాల పట్టణ కేంద్రంలోని గన్ పార్క్‌లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన మరియు హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సం రక్షించాలని కలెక్టర్ సూచించారు. పర్యా వరణ సమతుల్యతను కాపాడడంలో చెట్ల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్న కలెక్టర్, మొక్కల పెంపకం ద్వారా కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు జీవ వైవిధ్యాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. జిల్లాలో హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రజలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ సత్యప్రణవ్ పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటాం

- చట్ట ప్రకారం పరిహారం చెల్లించడానికి ప్రభుత్వం సిద్ధం
- ధర్మపురి క్షేత్ర అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజల సహకారాలందించాలి
- 2027 గోదావరి పుష్కరాలకు సకల సౌకర్యాలు కల్పిస్తాం
- మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**ధర్మపురి , జూన్ 5 :** ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్ర అభివృద్ధికి భూనిర్వాసితుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ముందుకు సాగుతామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం ధర్మపురిలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి క్షేత్ర అభివృద్ధి, పుష్కర ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, సంబంధిత అధికారులు, భూనిర్వాసితులతో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురిలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ భూ నిర్వాసితుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని ఎవ్వరిని ఇబ్బంది పెట్టకుండా శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్ర అభివృద్ధికి ముందుకు సాగుతామని తెలిపారు. 2017 -18 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించడానికి సిద్ధంగా ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ప్రజా పాలనలో ప్రజలు ఎవ్వరిని ఇబ్బందులకు గురి చేయమని మంత్రి అన్నారు. ఇప్పటికే పలుమార్లు భూ నిర్వాసితులతో నెలలుగా చర్చలు జరిపామని శనివారం మరో దఫా చర్చలు నిర్వహిస్తామని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. ధర్మపురి క్షేత్ర అభివృద్ధి కోరకు స్థానికులంతా సహకరించాలని ఎవరు క్షేత్ర అభివృద్ధిలో రాజకీయాలు చేయద్దని ఈ సందర్భంగా కోరారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు చేయలే కానీ అభివృద్ధి విషయంలో ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. దేశం నలుమూలల నుండి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి క్షేత్రానికి వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడమే తమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఆలయ అభివృద్ధి కొరకు సేకరిస్తున్న భూములు, ఇల్లు కోల్పోతున్న వారు పెద్ద మనసుతో సహకరించాలని మంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

**2027 గోదావరి పుష్కరాలకు రూ.117కోట్లు**

2027 జూన్ లో నిర్వహించే గోదావరి పుష్కరాలకు మొదటి విడతగా ధర్మపురి నియోజకవర్గంలోని ధర్మపురి, కోటి లింగాలకు రూ. 117 కోట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేటాయించారని తెలిపారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా బైపాస్ రోడ్లు, పార్కింగ్ స్థలాలు, పుష్కర ఘాట్లు నిర్మిస్తున్నామని తెలిపారు. మరిన్ని సౌకర్యాల కోసం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆధ్వర్యంలో నేడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తున్నామని త్వరలోనే నిధులు సాధించి పుష్కరాలకు ముందే పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు భూనిర్వాసితుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి పనులు చెప్పడతామని అన్నారు. 2017 - 2018 భూ సేకరణ చట్టం ప్రకారం భూ నిర్వాసితులకు ప్రభుత్వం అందించే పరిహారం పారదర్శకంగా అందిస్తామని అన్నారు. అదేవిధంగా 2027 గోదావరి పుష్కరాలకు రానున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వాటి కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఇప్పటివరకు ప్రభుత్వం 117 కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, దేవాదాయ శాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఇరిగేషన్ శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు మరియు పాల్గొన్నారు.

### పర్యావరణ దినోత్సవం సందర్భంగా

## మొక్కలు నాటిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్





**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5 :** కరీంనగర్ పట్టణంలోని డీర్ పార్క్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా , పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, చీఫ్ కన్జర్వేటివ్ ఆఫీసర్ క్షితిజ, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ , డిఎఫ్ఓ సత్యనారాయణ, కార్పొరేటర్లు ,ఇతర ముఖ్య నేతలు, అధికారులు హాజరయ్యారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రపంచ పర్యావరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరం మాటలకి పరిమితం కాకుండా ప్రకృతి కాపాడడానికి మొక్కలు నాటాలి. ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో మనం అందరికీ మార్గదర్శకంగా దిక్సూచిగా ఉండాలి. ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుంది ప్రజలు సహకారం ఉంటేనే విజయవంతం అవుతుంది. గత సంవత్సరం సిద్దిపేట జిల్లాలో అటెండర్ నుండి జిల్లా కలెక్టర్ వరకు దాదాపు 11 వేల మంది ఒకేసారి -2లో

### నేరాల నివారణతో పాటు

## నేరాలను త్వరితగతిన ఛేదించాలి

- ఎస్పీ అశోక్ కుమార్
- "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహించే గ్రామ సభలను విజయవంతం చేయాలి
- బక్రీద్, హనుమాన్ జయంతి వేడుకలు
- ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయం



**చురకలు విలేఖరి, జగిత్యాల, జూన్, 05 :** సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి నేరాల నివారణకు ప్రాధాన్యత ఇస్తూనే, జరిగిన నేరాలను త్వరితగతిన ఛేదించి బాధితులకు న్యాయం అందించే విధంగా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ క్రైమ్ మీటింగ్‌లో ఆయన పోలీస్ అధికారులతో సమావేశమై వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. గత నెలలో నమోదైన నేరాలపై సమగ్రంగా చర్చించిన ఎస్పీ పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి వాటి సంఖ్యను తగ్గించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా పోక్సో, గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల -2లో

## బొమ్మ, పొన్నంలతో కవ్వంపల్లి భేటీ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 05 :** ఎల్ఎండి కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బి. మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ సందర్శించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు కరీంనగర్ జిల్లా కేంద్రానికి శుక్రవారం వెళుతూ మార్గ మధ్యలో ఎల్ ఎం డి లోని క్యాంపు కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారికి టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సాదరంగా ఆహ్వానం పలుకుతూ శాలు వాలతో సన్మానించారు. అనంతరం వారితో డాక్టర్ కవ్వంపల్లి కొద్దిసేపు భేటీ అయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, మాజీ ఎమ్మెల్యేలు ఆరెపల్లి మోహన్, కొండూరి సత్యనారాయణ గౌడ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, పిసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు, జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, పార్టీ నాయకులు సుధగోని లక్ష్మీనారాయణ గౌడ్, బండారి రమేష్, మోరపల్లి రమణారెడ్డి, గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు,శ్రీగిరి రంగారావు, కుంట రాజేందర్ రెడ్డి,మామిడి అనిల్ కుమార్, ఆకారపు భాస్కర్ రెడ్డి, పడాల రాహుల్, కర్ర ప్రసన్న రెడ్డి, పులి ఆంజనేయులు బండారి తిరుపతి, ఎం.జీవనజ్యోతి,కర్ర రాజశేఖర్, ఆరెపల్లి రాజేందర్, నగేష్ ముదిరాజ్, ప్యాట రమేష్, ఆకుల ప్రకాష్, రహమత్, తాజ్, మడుపు మోహన్, అంజనీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదం అంచున విద్యుత్ స్తంభం

**-పట్టించుకోని అధికారులు**

**-రైతుల్లో ఆందోళన, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట, జూన్ 05 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామ పరిధిలోని రైతు పెద్దోళ్ల ఎల్లం వ్యవసాయ పొలంలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా వంగి ఉండటం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. పొలంలో ఉన్న ఈ విద్యుత్ స్తంభం ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో రైతులు, గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం పంట పొలాల మధ్యలో ఉన్న ఈ స్తంభం ఒకవైపు తీవ్రంగా వంగి ఉండటంతో విద్యుత్ తీగలపై కూడా ఒత్తిడి పెరిగినట్లు కనిపిస్తోంది. గాలి, వర్షాలు లేదా ఇతర ప్రకృతి వైపరీత్యాల సమయంలో స్తంభం కూలిపోయే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు.స్తంభం కూలితే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడమే కాకుండా, పొలాల్లో పనిచేసే రైతులకు, పశువులకు ప్రాణహాని సంభవించే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని రైతులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి ప్రమాదకర స్థితిలో ఉన్న ఈ స్తంభాన్ని పరిశీలించి, మరమ్మతులు చేయడం లేదా కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రమాదం జరగకముందే అధికారులు అప్రమత్తమై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

### నేరాల నివారణతో పాటు

# నేరాలను త్వరితగతిన ఛేదించాలి

**మొదటి పేజీ తరువాయి...** దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని సూచించారు.మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ వారికి నాణ్యమైన, సత్వర సేవలు అందించాల్సిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందని పేర్కొన్నారు. అలాగే జిల్లాల మరియు రాష్ట్ర సరిహద్దుల నుంచి వచ్చే గంజాయి సరఫరా మార్గాలను గుర్తించి కీలక వ్యక్తులపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణాను కట్టడి చేయాలని ఆదేశించారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక"లో భాగంగా గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలను ఎలాంటి అంతరాయం లేకుండా విజయవంతంగా




నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా ప్రతి పట్టణం, కాలనీ, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాధాన్యతను ప్రజలకు, వ్యాపారులకు వివరించాలని సూచించారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు.భూవివాదాలు, పాత కక్షలతో నేరాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి బైండోవర్ చేయాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై అవసరమైతే కొత్తగా రౌడీషీట్లు ఓపెన్ చేయాలని సూచించారు.ఇటీవల జరిగిన బక్రీద్, హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగడానికి పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన కృషి అభినందనీయమని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ , ఎస్‌బీ డీఎస్పీ వెంకటరమణ, డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్‌స్పెక్టర్లు మరియు ఎస్.ఐలు పాల్గొన్నారు.

### పర్యావరణ దినోత్సవం సందర్భంగా

# మొక్కలు నాటిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్

**మొదటి పేజీ తరువాయి....** మొక్కలు నాటారు.ఇక్కడ కూడా అలాంటి కార్యక్రమం చేపట్టాలి.మా హుస్నాబాద్ నియోజకవర్గంలో 280 మహిళా సంఘాలకు 13 రకాల స్టీల్ వస్తువు కిట్లు 300,400,500 కిట్స్ ఒక్కో మహిళ సంఘానికి ఇవ్వడం జరిగింది.నియోజకవర్గంలో దాదాపు 70 వేల ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది.500 హోటల్ లలో స్టీల్ గ్లాస్ పంపిణీ చేయడం జరిగింది.అత్యుత్తమ మున్సిపాలిటీ లో హుస్నాబాద్ సూర్యాపేట తో కలిసి ఈరోజు అవార్డు అందుకుంటుంది.పర్యావరణాన్ని రక్షించడానికి మొక్కలు నాటే కార్యక్రమం కోసం మా నియోజకవర్గంలో ఒక్కో గ్రామంలో ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకున్నాం.రాష్ట్రంలో 4 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నాం..అందులో కరివేపాకు ,మునగ ,జామ లాంటి మొక్కలు నాటాలి.అవెన్యూ ప్లాంటేషన్ ,హౌసింగ్ ప్లాంటేషన్ ఎక్కడ స్థలం దొరికితే అక్కడ మొక్కలు నాటాలి.నేను విద్యార్థి గా ఉన్నప్పుడు ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్కను నాటాలని కార్యక్రమాన్ని చేపట్టాం.ఢిల్లీ మాదిరి హైదరాబాద్ కాలుష్యంగా మరవద్దని ప్రభుత్వం వజ పాలసీ తీసుకొచ్చింది.. దాదాపు 1200 కోట్లు టాక్స్ మినహాయింపు ఇవ్వడం జరిగింది.గతంలో చరిత్ర లో నిలిచిపోయే విధంగా అశోకుడు రోడ్లకు ఇరువైపున మొక్కలు నాటించెను అని ఇప్పటికీ చదువుతున్నాం.నర్సరీ లో లక్షలాది మొక్కలు ఉన్నాయి.. 3500 హెక్టార్ లలో మొక్కలు ఉన్నాయి.

**రోడ్లకు ఇరువైపుల ప్రభుత్వ స్థలాల్లో మొక్కలు నాటాలి**

ఈ సంవత్సరం ఎల్ నినో వస్తుందని వాతావరణ శాఖ హెచ్చరిస్తుంది.. నీటి కొరత కరువులు రాకుండా వర్షం నీటిని కాపాడుకోవడానికి ఇంకుడు గుంతలు పట్టణాల్లో ప్రతి ఇంట్లో స్ఫూర్తిదాయకంగా చేపట్టాలి..ప్రకృతిని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది.. అందరూ మొక్కలు నాటడం మన బాధ్యతవృక్షో రక్షతి.. రక్షితః ప్రధాన మంత్రి గారు అమ్మ పేరు మీద మొక్కలు నాటాలని అన్నారు.. మీరు ప్రతిజ్ఞ చేయడం కోసం మొక్కలు నాటి చూపెట్టాలి

# కరీంనగర్‌లో రాజీవ్ గాంధీ కాంస్య విగ్రహ ఆవిష్కరణ

**- టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం, అడ్లూరి హాజరు**

**-రాజీవ్, ఇందిరల త్యాగస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలి: టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ రాజీవ్ చౌక్**

**-సుందరీకరణలో భాగంగా విగ్రహ ఏర్పాటు అదృష్టం: -సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి**

**ప్రజాసేవ కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం కాంగ్రెస్ కుటుంబం: మంత్రి అడ్లూరి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5 :** కరీంనగర్‌లో నిర్వహించిన రాజీవ్ గాంధీ నూతన కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొని ఆయన సేవలను స్మరించారు.మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, దేశానికి సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. యువతను రాజకీయాల వైపు మళ్లించిన వ్యక్తిగా ఆయనను అభివర్ణించారు. శ్రీలంకలో శాంతి స్థాపనకు కూడా రాజీవ్ గాంధీ కృషి చేశారని అన్నారు.ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన కుటుంబం కాంగ్రెస్ కుటుంబమని అన్నారు. అలాంటి మహనీయుడైన రాజీ వ్ గాంధీ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు.బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడు తూ 1994లో అనేక పోరాటాల మధ్య ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. యువతకు ఓటు హక్కు కల్పించడం సహా అనేక సంస్కరణలను రాజీవ్ గాంధీ తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలు దేశం కోసం ప్రాణత్యాగం చేసినప్పటికీ వారి కుటుంబం ప్రజాసేవను కొనసాగిస్తోందని పేర్కొన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని అన్నారు.పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణత్యాగం చేసిన రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించడం అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. యువత ప్రపంచ దేశాలతో పోటీ పడాలనే లక్ష్యంతో రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలు తీసుకువచ్చారని తెలిపారు. కంప్యూటర్లు, మొబైల్ ఫోన్లు, టెలికాం రంగ అభివృద్ధికి ఆయన పునాది వేశారని చెప్పారు. రాజీవ్, ఇందిరా గాంధీల త్యాగస్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు విద్య, ఉద్యోగాలు, మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత : ఎస్పీ అశోక్ కుమార్





**చురకలు విలేఖరి,జగిత్యాల, జూన్, 05 :** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత అని, ప్రకృతిని కాపాడుకోవడం ద్వారా భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించగలమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు, పోలీసు సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... పర్యావరణ సమతుల్యతను కాపాడడం లో చెట్ల పాత్ర ఎంతో కీలకమైంద న్నారు. పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు, భూగర్భ జలాల క్షీణత వంటి సమస్యలకు చెట్ల పెంపకం ఒక ప్రధాన పరిష్కార మార్గమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని పెంచి పెద్ద చెట్లుగా తీర్చిదిద్దడం కూడా అంతే ముఖ్యమని ఎస్పీ గారు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలు సమాజంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు దోహద పడతాయని పేర్కొన్నారు. పోలీసు శాఖ కూడా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ వివిధ సందర్భాల్లో మొక్కల నాటే కార్యక్రమాలు చేపడుతోందన్నారు. పచ్చని పర్యావరణం, స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన జీవన విధానం కోసం ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ , డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్స్పెక్టర్లు ఎస్.ఐలు మరియు సిబ్బంది పాల్గొని మొక్కలు నాటారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**-కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ : డా. వెముల సునీత రాణి**




**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 05 :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరుట్ల ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెముల సునీత రాణి పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కోరుట్ల ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా.సునీత రాణి మాట్లాడుతూ, చెట్టు మనకు నీడనిచ్చడమే కాకుండా ప్రాణవాయువును అందిస్తాయని పేర్కొన్నారు. చెట్ల పెంపకాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఆక్సిజన్ మాస్కులపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. కాలుష్యం పెరగడం వల్ల ప్రజలు క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధుల బారిన పడుతూ మందులపై ఆధారపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం ఢిల్లీలా తీవ్ర కాలుష్యానికి గురికాకుండా ఉండాలంటే విస్తృతంగా మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, దైనందిన జీవితంలో నుంచి పూర్తిగా దూరం చేయాలని పిలుపు నిచ్చారు. మొక్కలు నాటడాన్ని ప్రతి ఒక్కరూ తమ దినచర్యలో భాగంగా చేసుకోవాలని, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాల్లో మొక్కలు నాటే అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డా. వినోద్ కుమార్, గైనకాలజిస్ట్ డా. చైతన్య సుధా, డా. లక్ష్మి, ఫార్మసీ ఆఫీసర్ ఉదయ ప్రసాద్, చిరంజీవి, ల్యాబ్ టెక్నీషియన్లు వెంకటేశ్వర్లు సాజిద్ అలీ, శ్రీధర్,మల్లికార్జున్, హరి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్స్ సురేందర్ కృష్ణకుమారి, హెడ్ నర్స్ సరిత, వైద్య సిబ్బంది మనోజ్, సంతోష్, వంశి,రమ్య, విక్రమ్, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ సీఐ గారు.. మద్యం సిండికేట్ పై స్పందించరా?

**-అక్రమ మద్యం, మద్యం సిండికేట్లపై స్పందించని ఎక్సైజ్ అధికారి**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 5 :** హుజురాబాద్ డివిజన్లో అక్రమ మద్యం వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తోంది. హుజురాబాద్ తో పాటు సైదాపూర్ శంకరపట్నం మండలాల్లో మద్యం వ్యాపారులు సిండికేట్ అయ్యారు. అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నారు. దీంతో మద్యం ప్రియులు తీవ్రంగా ఆర్థికంగా నష్టపోతున్నారు. పాఠశాలలు, జనావాసాలు ఉన్న ప్రాంతాల్లో బెల్టు షాపులు నడుపుతున్నారు. మద్యం దుకాణాలు సమయపాలన కూడా పాటించడం లేదు. అక్రమ సిట్టింగులను ఎక్సైజ్ అధికారులే ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు నకిలీ మద్యాన్ని కూడా విక్రయిస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. మద్యం వ్యాపారులకు ఎక్సైజ్ అధికారులు కొమ్ముకాస్తున్నట్టుగా ఆరోపణలు వస్తున్నాయి. సామాన్య నిరుపేదలు మద్యానికి బానిసై తమ జీవితాలు కుటుంబాలు కోల్పోతున్నారు. ఆర్థికంగా చితికి పోతున్నారు. విచ్చలవిడి బెల్ట్ షాపులతో గ్రామాల్లో యువత కూడా మద్యానికి బానిసలవుతున్నారు. అక్రమ మద్యం, బెల్టు షాపులు, అధిక ధరలకు విక్రయంపై ఎన్ని విమర్శలు వచ్చినప్పటికీ అధికారులు మాత్రం స్పందించడం లేదు. హుజురాబాద్ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ కు ఎంతమంది ఫోన్ చేసినప్పటికీ ఒక్కసారి కూడా లిఫ్ట్ చేయడం లేదని, స్పందించడం లేదని, సమాధానం చెప్పడం లేదని పలువురు వాపోతున్నారు. ఎక్సైజ్ జిల్లా సూపరిండెంట్ తో పాటు ఇతర ఉన్నతాధికారులందరూ ఫోన్లో అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై స్పందిస్తుండగా సిఐ మాత్రం అది తన పరిధిలోని అంశం కాదు.. తనను ఎవరు ఏమి చేయలేరు.. తాను సిండికేట్ ప్రతినిధిని అన్నట్టుగా వ్యవహరించడం గమనార్హం. మద్యం సిండికేట్ తో కుమ్మక్కయ్యారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎక్సైజ్ సీఐని ఇక్కడి నుండి వెంటనే బదిలీ చేయాలని పలువురు కోరుతున్నారు.

## బాలు యాదిలో...కవితల పోటీలు...

**చురకలు విలేఖరి,జగిత్యాల, జూన్ 05 :** కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం అధినేత గుండేటి రాజు, ప్రధాన అడ్మిన్ అయిత అనిత పర్యవేక్షణలో సామాజిక మాధ్యమం వేదికగా స్వర్గీయ పద్మశ్రీ ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం 80వ జయంతి సందర్భంగా నిర్వహించిన బాలు యాదిలో కవితల పోటీలలో కవులు, కవయిత్రులు దాదాపు 50 మంది పాల్గొన్నారు.ఈ కవితల పోటీల్లో ప్రతిభ కనబర్చిన ప్రథమ విజేత డా.శుభశ్రీ రాజన్,యానం,ద్వితీయ విజేత డా. శ్యామ్ సుందర్,జగిత్యాల,తృతీయ విజేత దికొండ చంద్రకళ హైదరాబాద్‌లు గెలుపొందారు. వీరికి పోస్ట్ ద్వారా ప్రశంస పత్రం,మెమొంటోలను పంపించడం జరిగింది.పాల్గొన్న ప్రతిఒక్కరికి అభినంద పత్రాలు పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన అడ్మిన్స్ మద్దెల సరోజన,లక్కరాజు శ్రీలక్ష్మీ, కటుకం కవిత,పత్తిపాటి రూపలత, అనుశ్రీ, నీరజ చంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మావోయిస్టు దేవ్‌జీని పరామర్శించిన కల్వకుంట్ల కవిత



**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 05 :** అనారోగ్యంతో బాధపడుతున్న మావోయిస్టు పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత శుక్రవారం పరామర్శించారు. కొంపల్లిలోని ఆర్క్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న దేవ్‌జీని కలిసి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం అందిస్తున్న వైద్య చికిత్స, ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు డాక్టర్ హేమ, డాక్టర్ రఘు నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా దేవ్‌జీ త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల మధ్యకు రావాలని కవిత ఆకాంక్షించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి, అవసరమైన సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మాజీ మావోయిస్టు అగ్రనేతగా, ఇటీవల లాసెట్‌లో రాష్ట్రస్థాయిలో 349వ ర్యాంకు సాధించి వార్తల్లో నిలిచిన దేవ్‌జీ ప్రస్తుతం అనారోగ్య కారణాలతో చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించిన కవిత మానవతా దృక్పథంతో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు.

## గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఇంటింటి జనగణన కార్యక్రమం



**చురకలు ప్రతినిధి హైదరాబాద్,జూన్,05 :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎంసి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఇంటింటి జనగణన కార్యక్రమంలో భాగంగా నేడు జహీరానగర్ రోడ్ నెం.10లో నివాసముంటున్న తెలంగాణ ఎన్జీఓ సెంట్రల్ యూనియన్ జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎస్.ఎం. హుసేని ముజీబ్ నివాసంలో జనగణన నమోదు ప్రక్రియ నిర్వహించబడింది.ఈ సందర్భంగా హెచ్ఎల్‌బీ నెం.132కు చెందిన నవనీత ఇంటి వివరాలను సేకరించి జనగణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేశారు.ఈ కార్యక్రమంలో టాక్స్ ఇన్స్పెక్టర్ విఠల్, బిల్ కలెక్టర్ రవీందర్,తెలంగాణ ఎన్జీఓల సంఘం హైదరాబాద్ అసోసియేట్ అధ్యక్షులు కె.ఆర్.రాజ్‌కుమార్, సతీష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని ముజీబ్ మాట్లాడుతూ జనగణన ద్వారా ప్రజల సామాజిక,ఆర్థిక,జనాభా సంబంధిత వివరాలు ప్రభుత్వానికి అందుబాటులోకి వచ్చి భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో ఎంతో ఉపయోగ పడతాయని తెలిపారు.ప్రజలందరూ జనగణన సిబ్బందికి పూర్తి సహకారం అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్లాస్టిక్కు శవయాత్ర.. ప్రకృతికి జీవయాత్ర

**-'జ్వాల' సంస్థ వినూత్న ర్యాలీ**
**-ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలి**
**-తయారీ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి**
**-జ్వాల వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ డిమాండ్**



**చురకలు ప్రతినిధి,హనుమకొండ, జూన్ 05 :** ప్లాస్టిక్ రహిత సమాజమే లక్ష్యంగా అవినీతి వ్యతిరేక సంస్థ 'జ్వాల' ఆధ్వర్యంలో నగరంలో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం "ప్లాస్టిక్కు శవయాత్ర - ప్రకృతికి జీవయాత్ర" పేరుతో వెయ్యి స్తంభాల గుడి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ప్లాస్టిక్ వ్యర్థాలతో శవయాత్ర తరహాలో నిర్వహించిన ఈ ర్యాలీ ప్రజలను ఎంతగానో ఆకట్టుకుంది.?ఈ సందర్భంగా జ్వాల వ్యవస్థాపక అధ్యక్షుడు సుంకరి ప్రశాంత్ మాట్లాడుతూ.. ప్లాస్టిక్ మహమ్మారి వల్ల గాలి, నీరు, వాయు కాలుష్యం పెరిగిపోతోందని, ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బల్దియా అధికారులు తడి, పొడి చెత్త సేకరిస్తున్నప్పటికీ రీసైకిలింగ్ చేయడం లేదని విమర్శించారు. కేవలం చిన్న దుకాణదారులపై జరిమానాలు విధిస్తూ, నిషేధిత ప్లాస్టిక్ తయారు చేసే పెద్ద పరిశ్రమలను వదిలేస్తున్నారని మండిపడ్డారు. ప్లాస్టిక్ నిషేధ చట్టాలను ప్రభుత్వం కఠినంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కనీసం ప్రభుత్వ కార్యాలయాల్లోనైనా ప్లాస్టిక్ వినియోగాన్ని తక్షణమే నిషేధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీ కళాశాల ఎన్‌సీసీ అధికారి సదానందం, జ్వాల సంస్థ ప్రతినిధులు అచ్చే అమర్నాథ్, బుర్రి కృష్ణమూర్తి, ప్రకాష్, గుండపు సాయిచంద్, రవీందర్, కత్తుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ సేవకునికి రాష్ట్రస్థాయి గుర్తింపు

**-అఖిలభారత విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జంబోజు సమ్మయ్య నియామకం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 5 :** మంథని పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణ వేదిక నాయకుడు జంబోజు సమ్మయ్యచారి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంథని ప్రాంత విశ్వకర్మ సంఘంనాయకులు శుక్రవారం హర్ష వ్యక్తం చేశారు.గత 20 సంవత్స రాలుగా సమాజానికి విశిష్ట సేవలందిస్తున్న బ్రహ్మశ్రీ జంబోజు సమ్మయ్య చారి అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియమితులు కావడం ఈ ప్రాంతానికి ఎంతో గర్వకారణం అన్నారు.ఈ మేరకు మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారి నియామక ఉత్తర్వులు శు క్రవారం జారీ చేశారు.ఈ సందర్భంగా జంబోజు సమ్మయ్య చారి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవిని అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు నౌండ్ల సంతోష్ చారికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్వకర్మ బంధువుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం కోసం మరింత చిత్తశుద్ధితో కృషి చేస్తానని సమ్మయ్య హామీ ఇచ్చారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా విశ్వకర్మ సమాజ ఐక్యతకు, అభివృద్ధికి సామాజిక పురోగతికి తన వంతు సేవలను అందిస్తానని ఆయన తెలిపారు. సంభయ్య చారి అందరితో కలుపుగోలుగా ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే కష్టజీవి అని సంఘం సభ్యులు కొనియాడారు. సమ్మయ్య చారి నియామకం పట్ల విశ్వకర్మ సంఘాల నాయకులు, సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# సైదాపూర్‌లో.. సర్వేయర్ అవినీతి బట్టబయలైంది

**-ఏసీబీకి పట్టుబడిన సర్వేయర్**
**-హుజురాబాద్ డివిజన్లో చెలరేగిపోతున్న అవినీతి అధికారులు**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 5 :** హుజురాబాద్ డివిజన్లో అవినీతి అధికారులు చెలరేగిపోతున్నారు. తాజాగా శు క్రవారం సైదాపూర్ మండలంలో ఓ సర్వేయర్ ఏసీబీ అధికారులకు పట్టపగలే నడిరోడ్డుపై పట్టుబడడం సంచలనం రేపింది. సైదాపూర్ మండలం అమ్మనగుర్తి గ్రామ శివారులో భూమి కలిగిన భీమదేవరపల్లి మండలం మాణిక్య పూర్కు చెందిన రైతు మహేందర్ తన మూడెకరాల పొలాన్ని సర్వే చేయాలని అధికారులను ఆశ్రయించాడు. రూ. 25000 ఇస్తేనే సర్వే చేస్తానని సర్వే కుమారస్వామి స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా 5 వేలు ఒకసారి, మరోసారి పది వేల రూపాయలు రెండు విడతలుగా ఇచ్చినట్టు తెలుస్తోంది. మూడో విడత వేలు మండలంలోని సోమారం క్రాస్ రోడ్డు వద్ద తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పకడ్బందీగా పట్టుకున్నారు. కుమారస్వామి తన అసిస్టెంట్లుగా రాజేష్ వినీత్ అనే యువకులను నియమించుకొని మరి డబ్బులు వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. అతనికి అసిస్టెంట్లుగా పనిచేస్తున్న ఇద్దరిని కూడా ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. కాగా కుమారస్వామి గత ఏడాది కాలంగా సైదాపూర్ లో పనిచేస్తున్నట్టు తెలుస్తోంది. ప్రతి పనికి అతను రైతుల వద్ద, దరఖాస్తుదారుల వద్ద డబ్బులు డిమాండ్ చేస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. సర్వేయర్గా పనిచేస్తున్న వ్యక్తి ఇద్దరు ప్రైవేటు అసిస్టెంట్లను నియమించుకోవడం ఏమిటని పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఉన్నతాధికారులకు తెలియదా? తెలిసిన ఎందుకు పట్టించుకోవడం లేదు? తహసిల్దార్ ఏం చేస్తున్నారు? అనే ప్రశ్నలు పలువురు లేవనెత్తుతున్నారు. సైదాపూర్ మండలంలో సర్వేకు సంబంధించిన అనేక దరఖాస్తులు పెండింగ్లో ఉన్నట్టు తెలుస్తోంది. రైతులను దరఖాస్తుదారులను సర్వేయర్లు ఇబ్బంది పెడుతున్నట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖలో అవినీతి పెద్ద ఎత్తున జరుగుతున్నట్టు విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి పనికి ఓ రేటు పెట్టుకుని వసూలు చేస్తున్నట్టు విమర్శలు ఉన్నాయి. సర్టిఫికెట్ల కోసం సందర్శకులను తిప్పుకుంటున్నట్టు విమర్శలు వస్తున్నాయి. హుజురాబాద్ డివిజన్లో మరింత మంది అవినీతి అధికారులు సిబ్బంది ఉన్నారని వారిపై కూడా ఏసీబీ గట్టి నిఘా పెట్టాలని, చిన్న చేపలు కాకుండా పెద్ద తిమింగలాలపై దృష్టి పెట్టి వల పన్ని పట్టుకోవాలని పలువురు బాధితులు కోరుతున్నారు. ముఖ్యంగా రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్ శాఖలోనూ పెద్ద ఎత్తున అవినీతి జరుగుతోందని కాసులు ఇస్తే తప్ప పనులు జరగడం లేదని పలువురు వాపోతున్నారు.

# మంథనిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 5 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మంథని కోర్టు ప్రాంగణంలో ఇంచార్జీ సీనియర్ సివిల్ జడ్జ శ్రీమతి వీ. భవానీ మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుని బాధ్యతని పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని నీటి వనరులను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు, జాతీయ న్యాయ అధికార సంస్థ ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా శుక్రవారం పర్యావరణ పరిరక్షణపై అన్ని కోర్టు ప్రాంగణంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ కుమారి అపర్ణ మల్లాడి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీమతి ఆర్ సుధారాణి తరువాత బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీ ఎల్ ఎన్ హరిబాబు ఉపాధ్యక్షులు కె.రగోత్తం రెడ్డి, ఏపీపీలు లక్ష్మీప్రసాద్ అర్ధ కుమార్, ఏజీపీ బోట్ల ఆంజనేయులు న్యాయవాదులు సువర్ణ చంద్రశేఖర్, సైక్యాం భాస్కర్ రెడ్డి,సదాన్ కుమార్ డి. విజయ్ కుమార్, ఆర్ల నాగరాజు, ఆర్. స్రవంతి, శశిభుషన్ కాచే, షబానా, కోర్టు సిబ్బంది కక్షిధారులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్య



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 05 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లిలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ కొండ రమేష్‌గౌడ్ పాలకవర్గం,మండల ఎంఇవో జి. కృష్ణహరి , ఏఏపిసి చైర్మన్ సభ్యులు,పుర ప్రముఖులు, శ్రేయోభిలాషులు పాల్గొని గ్రామపంచాయతీలో సర్పంచ్ గారు పాఠశాల హామీ పత్రం ఆవిష్కరించి అక్కడినుండి ర్యాలీని ప్రారంభించి బస్టాండ్ వరకు వెళ్ళినారు.ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని సర్పంచ్ తల్లిదండ్రులను కోరారు. ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తామని,సురక్షితమైన, క్రమశిక్షణతో కూడిన,సుసంపన్నమైన వాతావరణం కల్పిస్తామని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. ర్యాలీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ. పి. మురళీధర్ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్,పాలకవర్గం,పుర ప్రముఖులు,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ప్రైమరీ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# మహిళలు,చిన్నారుల రక్షణకు శాఖల సమన్వయం కీలకం

**- జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్**



**చురకలు ప్రతినిధి, జయశంకర్ భూపాలపల్లి, జూన్ 05 :** మహిళలు, చిన్నారులపై జరిగే హింస, వేధింపుల కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం, రక్షణ,పునరావాస సేవలు అందించేందుకు సంబంధిత అన్ని శాఖల మధ్య సమన్వయం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆధ్వర్యంలో భరోసా కార్యక్రమానికి సంబంధించి కన్వర్జెన్స్ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మహిళలు మరియు చిన్నారుల సంక్షేమానికి సంబంధించిన వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.సమావేశంలో బాధితులకు వైద్య, న్యాయ, కౌన్సెలింగ్, పునరావాస సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు తీసుకోవాల్సిన చర్యల పై విస్తృతంగా చర్చించారు. అలాగే మహిళలు, చిన్నారులపై నమోదవుతున్న కేసుల్లో వేగవంతమైన దర్యాప్తు, బాధితులకు అవసరమైన సేవల కల్పన, రిఫరల్ వ్యవస్థ బలోపేతం, సంక్షేమ కార్యక్రమాల అమలులో శాఖల మధ్య సమన్వయాన్ని మరింత మెరుగు పరచాలని సూచించారు.అదేవిధంగా బాధితులకు ఒకే వేదికపై అన్ని రకాల సహాయ సేవలు అందించే దిశగా భరోసా కేంద్రాల పాత్రను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, కేసుల పరిష్కారంలో ప్రతి శాఖ తన బాధ్యతలను సమయానుకూలంగా నిర్వర్తించాలని సమావేశంలో సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, ఐసిపిఎస్ అధికారులు, చైల్డ్ లైన్ ప్రతినిధులు, సి డబ్ల్యు స, జేజేబి సభ్యులు, డి ఎల్ ఎస్ ఏ ప్రతినిధులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఎస్ సి ఆర్ పి ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, దర్యాప్తు అధికారులు , భరోసా ఎస్ఐ స్వప్న కుమారి, భూపాలపల్లి జిల్లా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పూర్తి స్థాయిలో వరి ధాన్యాన్ని గోదాములో నిల్వ చేస్తాం

**-100% కొనుగోలు కేంద్రాల నుండి తరలించేందుకు చర్యలు**

**-అధికారులు లారీ యజమాన్యాలతో చర్చించి రైస్ మిల్లులో గోదాంలో నిల్వ**

**-తెలంగాణ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 5 :** పెద్దపల్లి పట్టణంలోని చీకురాయి రోడ్డులో గల రైస్ మిల్లు గోదాంలో నిల్వచేసిన వరి ధాన్యాన్ని స్థానిక నాయకులతో కలిసి తెలంగాణ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గం లోని ప్రతి కొనుగోలు సెంటర్ లో ఉన్నవరి ధాన్యం 98% తరలించామని పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్ మండలాల లో లారీల జాప్యం హమాలీల కొరత తో అక్కడక్కడ కొంతమేర మిగిలి ఉన్న ధాన్యాన్ని తరలించేందుకు పెద్దపల్లి, సుల్తానాబాద్ లారీ అసోసియేషన్ అధ్యక్షులు భారీ, తిరుపతి, శ్రీనివాస్, సతీష్ లతో మాట్లాడి పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు ప్రవీణ్, రంజిత్ ఎస్ ఐ లు పోలీసులు, అధికారుల సహకారంతో పూర్తిస్థాయిలో తరలించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. హమాలీల కొరత లేకుండా మరి కొంతమంది హమాలీలా తో మాట్లాడామని పెద్ద కల్వల సంతు, నరేష్ లు రాత్రి సమయంలో కూడా వారి సహకారంతో పూర్తిస్థాయిలో రెండు మూడు రోజులలో ధాన్యాన్ని లిఫ్ట్ చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. పెద్దపల్లి, కాల్వ శ్రీరాంపూర్, ఓదెల, జూలపల్లి లలో అక్కడక్కడ కొన్నిచోట్ల మిగిలిపోయిన ధాన్యాన్ని రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో లిఫ్ట్ చేస్తామని తెలిపారు. కేరళకు రుతుపవనాలు తాగాయని త్వరితగతిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో తరలిస్తామని అలాగే మక్కాలను సైతం నియోజక వర్గంలో పూర్తిస్థాయిలో కొనుగోలు చేపట్టామని అవి ఎక్కడికి తరలించాలో అక్కడికి తరలించామని తెలిపారు. ఇప్పటివరకు రైతుల ఖాతాలలో నాలుగు కోట్ల రూపాయలు జమ అయ్యాయని మిగిలిన రూపాయలు సైతం త్వరలోనే రైతుల ఖాతాలో జమ కానున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, పలు గ్రామాల సర్పంచ్ లు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలి

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, జూన్ 05 :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపు నిచ్చారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైసమ్మ ఆలయం, ప్రధాన రహదారి పక్కన అటవీ శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ హాజరై అధికారులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్రతి పౌరుడు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించాలంటే మొక్కల పెంపకం అత్యంత అవసరమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ మొక్కలు నాటడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో, వర్షపాతం పెరగడంలో మొక్కలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. పర్యావరణానికి విఘాతం కలిగితే ఎల్‌నినో వంటి వాతావరణ పరిస్థితులు ఏర్పడి అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ ఉదయ్ కుమార్, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**చురకలు విలేఖరి వీణవంక జూన్ 05 :** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఏక్ పేడ్ మాకే నామ్ (తల్లి పేరు మీద ఒక మొక్క) కార్యక్రమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ వీణవంక మండలం శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అనే సందేశంతో నాయకులు కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరిత వాతావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కార్యకర్త బూత్ అధ్యక్షులు కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి సిహెచ్ నరసింహ రాజు,పర్యావరణ కన్వీనర్ గొడుగు వినోద్, మండల ప్రధాన కార్యదర్శిలు కొమ్మిడి శ్రీనివాస్ రెడ్డి,ఉడుత కుమార్,బూత్ అధ్యక్షులు శ్రీనివాస్ సంతోష్ మండలం కార్యదర్శి ఎల్లగౌడ్ ఎనగంటి శ్రీనివాస్,మడికొండ వెంకటేష్,యు మోర్చా అధ్యక్షులు హరికృష్ణ ఓబీసీ మోర్చాఅధ్యక్షులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలి

**-బెల్లంపల్లి ఎఫ్ డి ఓ విజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల,జూన్ 5 :** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని బెల్లంపల్లి అటవీ ఫారెస్ట్ డివిజనల్ అధికారి విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి మండలంలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిసరాల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను అటవీ సిబ్బంది తో కలిసి తొలగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి పర్యావరణాన్ని పరిరక్షించడంలో అటవీ సిబ్బంది చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు సంసిద్ధత తో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బుగ్గ గూడెం సర్పంచ్ నవనందుల పుష్పలత,సిహెచ్ పూర్ణచందర్, వీఆర్వోలు జి .గౌరీ శంకర్, రాంబాబు,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు సత్యనారాయణ, రాందాస్, డిఆర్ఓ లావణ్య, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు కుమారస్వామి, యుగేందర్, నరేష్,శ్రీధర్,ఈ.శ్రీధర్, బుగ్గ దేవస్థానం అటెండర్ భాను, మార్క మహేష్, అర్చకులు సతీష్ శర్మ పాల్గొన్నారు.

## గంభీరావుపేట ఎస్,ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 05 :** గంభీరావుపేట ఎస్,ఐగా బాధ్యతలు స్వీకరించిన శ్రీకాంత్‌ను శుక్రవారం సముద్రలింగాపూర్ ఎన్ఆర్ఐ కోల కాని సతీష్ కలిసి శాలువా కప్పి సన్మానించారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత : జి.యంలు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ జూన్ 5 :** పర్యావరణాన్ని కాపాడు కోవడం మన అందరి బాధ్యతని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్య నారాయణ అన్నారు.జూన్-5, ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని జి.యం.కార్యాలయం నందు శుక్ర వారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా పర్యావరణ విభాగాధిపతి పి.రాజారెడ్డి ఉద్యోగు లందరితో పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఉద్యోగులందరి లో అవగాహన కల్పించడం కోసం సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి, ఐఏఎస్ సందేశంతో కూడిన కరపత్రాల ను ఆవిష్కరించి ఉద్యోగులందరికీ అందచేయడమే కాకుండా చదివి వినిపించారు.తదుపరి సింగరేణి కోల్ నీర్ ప్లాంట్ గోడ పత్రికను ఆవిష్కరించారు.అనంతరం ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ బండి సత్య నారాయణ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతీ సంవత్సరం ఒక ప్రధాన సమస్యపై ప్రపంచ దేశాలన్నీ దృష్టి సారించడం జరుగుతుందని,ఈ సంవత్సరం "ప్రకృతి నుండి ప్రేరణతో... వాతావరణం కోసం...మన భవిష్యత్తు కోసం" అనే నినాదంతో ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. పర్యావరణ సంరక్షణలో వ్యక్తి గత చర్యలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.సామూహికంగా చెట్ల పెంపకం, ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులు, ప్లాస్టిక్ వ్యర్థాలు పూర్తిగా తగ్గించడం, బయోడిగ్రేడబుల్ ప్లాస్టిక్ వస్తువులు,ప్రత్యామ్నాయ పర్యావరణ అనుకూల ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ప్లాస్టిక్ సంచులకు బదులుగా కాటన్ లేదా జనపనార సంచులను వాడటం, ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా కాగితపు వస్తువులను వాడటం, ప్లాస్టిక్ బాటిళ్ల వాడకం తగ్గించడం లాంటి చర్యలు చేపట్టాలని అన్నారు.మనం జరుపు కుంటున్నటువంటి ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో సుస్థిరమైన పర్యావరణ విధానాలకు మద్దతు ఇవ్వడానికి, పర్యా వరణ సారథ్య సంస్కృతిని పెంపొందించడానికి కట్టుబడి ఉండాలని, మనమంతా కలిసి పర్యావరణ హితానికి కృషి చేస్తేనే రాబోయే తరాలకు ఆరోగ్యకరమైన, సుస్థిరమైన భవిష్యత్తుని అందించగల్గుతామని ముఖ్యంగా మహిళలు పర్యావరణ పరిరక్షణకు తీసుకోవలసిన చర్యల కోసం ముందు ఉండాలన్నారు.తదుపరి కార్యాలయ ప్రాంగణంలో అధికారులు, ఉద్యోగులు మొక్కలు నాటారు.పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏరియాలోని వివిధ గనులు, విభాగాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు సంతోష్, కోట రవీందర్ రెడ్డి, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, విభాగాధిపతులు బి.వి.సత్య నారాయణ, బి.టి.మురళీ కృష్ణ, రాజేంద్ర కుమార్, ఐలయ్య, రవి చరణ్, రాజేశ్వరి, సునీల్ ప్రసాద్, మేఘన, ఓసి-1 పర్యావరణ అధికారి కిషన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి



**-మునిసిపల్ కమిషనర్ బి కిషన్**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 5 :** హుజురాబాద్ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజలు, కౌన్సిల్,అధికారులు,ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు ఇందుకు సహకరించాలని హుజురాబాద్ మునిసిపల్ కమిషనర్ బి కిషన్ అన్నారు.శుక్రవారం ఆయన విలేకరుల తో మాట్లాడారు.తాను గతంలో గ్రూప్ టు ఉద్యోగానికి ఎంపికై సెక్రటేరియట్లో లేబర్ శాఖలో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా పనిచేశానని తెలిపారు. తనది వరంగల్ అని,తనకు మున్సిపాలనపై అవగాహన ఉందని తెలిపారు.హుజురాబాద్ పట్టణం నలువైపులా విస్తరిస్తుందని,ఒకవైపు నేషనల్ హైవే నిర్మాణం కూడా శరవేగంగా జరుగుతోందని తెలిపారు. పట్టణ ప్రజలు పన్నులు కడుతున్నారని వారికి మౌలిక సదుపాయాలు అందించడం మునిసిపాలిటీ బాధ్యత అని అన్నారు.పట్టణంలో ఉన్న సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు.ముఖ్యంగా పారిశుద్ధ్య, తాగునీటి,రోడ్ల సమస్య పై దృష్టి పెట్టామని తెలిపారు.అలాగే వీధి దీపాలు,హరితహారం,సంక్షేమ కార్యక్రమాల అమలు,కార్యాలయ పాలన,గృహ నిర్మాణ అనుమతులు, పన్నుల వసూలు తదితర అంశాలపై కూడా దృష్టి పెడతామని వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు.శివారు కాలనీల అభివృద్ధికి కూడా కృషి చేస్తామని తెలిపారు.మునిసిపల్ పరిధిలోని బోర్నపల్లి ఇప్పల నర్సింగాపూర్ దమ్మక్కపేట కొత్తపల్లి గ్రామాలపై కూడా దృష్టి పెడతామని తెలిపారు.అభివృద్ధి కార్యక్రమాల అమలును కూడా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తామని,అభివృద్ధి పనుల్లో నాణ్యత కూడా పర్యవేక్షిస్తామని తెలిపారు.సమస్యల పరిష్కారంలో మున్సిపల్ కౌన్సిల్,ప్రజలు,అధికారుల సమన్వయం ముఖ్యమని తెలిపారు. పట్టణంలో పలుచోట్లఅక్రమ నిర్మాణాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించ బోమని సంబంధిత భవనాల యజమానులకు నోటీసులు కూడా అందజేశామని తెలిపారు.ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తనను సంప్రదించాలని వాటి తక్షణ పరిష్కారానికి కృషి చేస్తామని మునిసిపల్ కమిషనర్ కిషన్ హామీ ఇచ్చారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు హాజరైన ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు

**చురకలు ప్రతినిధి,కరీంనగర్ జూన్ 05 :** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ చిత్రమిశ్రా అన్నారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుసేన్ ఆదేశాల మేరకు ఎంఐఎం పార్టీ కార్పొరేటర్లు సయ్యద్ ఇబ్రహీం బియబాని, మజీద్ హుస్సేన్, జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును శుక్రవారం జిల్లా కలెక్టర్ చిత్రామిశ్రా వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు, ఎలక్షన్ సిబ్బందితో కలసి



తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ.. ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమ అమలు నిర్వహణ కోసం ప్రజల్లో విశేషంగా విస్తృతంగా ప్రచారం చేపట్టడం సంతోషకరమన్నారు. ఎస్ ఐ ఆర్ నిర్మాణ కోసం బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించడంతో పాటు.. ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో పాల్గొనడం కోసం ఎంఐఎం పార్టీ ద్వారా ట్రైనింగ్ వర్క్ షాప్ లను ఏర్పాటు చేయడం, బిఎల్ఎ-2లకు మాస్టర్ ట్రైనర్లతో ట్రైనింగ్ ఇవ్వడం ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేస్తూ అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు.



## తెలంగాణ రాష్ట్ర రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ

**-హాజరైన రాష్ట్ర అబ్జర్వర్ ధరణి రాణి..**

**మండల ఇంచార్జ్, కూర సురేష్ పటేల్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 05 :** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండా పండుగ కార్యక్రమంలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట టిఆర్ఎస్ మండల ఇంచార్జ్ కూర సురేష్ పటేల్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ జండా ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర అబ్జర్వర్ ధరణి రాణి. జిల్లా ఇన్చార్జిలు వరద సతీష్. సుధాకర్ సుమలత శర్మ. మజీద్. సంపత్ పాల్గొని మండలంలో మహనీయుల అంబేద్కర్ గాంధీ. విగ్రహాలకు తెలంగాణ తల్లి పూలమాలలు వేసి అమరవీరుల స్థూపానికి నివాళు లర్పించి మండల ఇన్చార్జి కూర సురేష్ పటేల్ తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన (టిఆర్ఎస్) పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జెండా పండుగ వైభవంగా కొనసాగుతోంది. మే 20 నుంచి జూన్ 20 వరకు నెల రోజుల పాటు ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించుకుంటూ తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవ పరిరక్షణ కోసం తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటైందని అన్నారు. పలు రాజకీయ, సామాజిక అంశాలపై ప్రభుత్వానికి డెడ్‌లైన్ విధించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం నాటికి ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, గుర్తింపు కార్డులు ప్రకటించాలని కోరారు.అలా జరగకపోతే తెలంగాణ ఉద్యమం తరహాలో ప్రభుత్వంపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.అమరుల స్థూపం ఆవిష్కరణపై హెచ్చరిక తెలంగాణ అమరుల స్థూపం 20 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ అధికారికంగా ఆవిష్కరించకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జిలు మజీద్. వరద సతీష్. సంపత్. భూస వేణు. సుధాకర్ సుమలత శర్మ . మండల నాయకురాలు శివమాల. ఎర్ర నరసయ్య. పాపారావు. పల్లె బాలయ్య. వివిధ మండలాల టిఆర్ఎస్ నాయకులు నాయకురాలు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 05 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గట్టిపెల్లి చంద్రయ్య బతుకు తెరువు కోసం బైరాన్ వెళ్లి ఆకస్మికంగా ఏడాది ముందు మృతి చెందడం జరిగింది మృతుని భార్య గట్టిపెల్లి లక్ష్మి వారి కుటుంబ సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని 01/06/2026 రోజున విడుదల చేసింది గట్టిపెల్లి చంద్రయ్య ఉపాధి కోసం వెళ్లిగా బైరాన్ లో అకాల మరణం చెందగా ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గారు మరియు సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి గార్లకు విషయం తెలిపారు వారు వెంటనే స్పందించి బైరన్ లోని ఎంబసీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరిపి ఎన్ఆర్ఐ పాలసీ కింద మృతిని భార్య గట్టిపెల్లి లక్ష్మి బ్యాంకు అకౌంట్లోకి డబ్బులు పంపించారు శుక్రవారం రోజున మృతుని భార్య గట్టి పెల్లి లక్ష్మి మరియు కుటుంబ సభ్యులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామిరెడ్డి, గౌస్ బాయ్, డైరెక్టర్లు పొన్నాల తిరుపతిరెడ్డి, మేండే శ్రీనివాస్, వడ్నాల దేవయ్య, వడ్నాల బాలయ్య,పొన్నాల మల్లారెడ్డి, పాండవుల నరేష్,పడిగే వెంకటి, తదితరులు పాల్గొని తెలపడం జరిగింది

# పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

**-మొక్కల పెంపకం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందిద్దాం**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 05 :** పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యతగా భావించాలని, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతా వరణాన్ని అందించేందుకు ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ సమీపంలోని పోతిరెడ్డిపల్లె ఫారెస్ట్ రిజర్వ్ బ్లాక్ లోని అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో "ఏక్ పెడ్ మా కే నామ్" పేరుతో ఎక్కువ సాంద్రత కలిగిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ముందుగా కలెక్టర్ మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని మహిళలు, విద్యార్థులతో ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో పర్యావరణ పరిరక్షణ అంశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.ప్రతీ ఇంటి ఆవరణలో మొక్కలు నాటడానికి గ్రామంలోని నర్సరీ ద్వారా మొక్కలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అందరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించేలా పర్యవేక్షణ చేయాలని సూచించారు.అడవుల శాతం ఎక్కువగా ఉంటేనే వర్షాలు సమృద్ధిగా కురుస్తాయనే విషయాన్ని అందరూ గమనించి మొక్కలను పెంచాలని అన్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడానికి కృషి చేయాలని, ఎల్లారెడ్డిపేట మండలంలోని అన్ని గ్రామాల్లో స్టీల్ బ్యాంకులు ఏర్పాటు చేసేలా క్షేత్ర స్థాయిలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలని కోరారు. హరిదాస్ నగర్ గ్రామంలో స్టీల్ బ్యాంకు ఏర్పాటు చేసినందుకు గ్రామ సర్పంచ్‌ను కలెక్టర్ అభినందించారు.పర్యావరణ పరిరక్షణలో ప్రతీఒక్కరూ భాగస్వామ్యులు కావాలి.మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయంగా పేపర్ ప్లేటు,గ్లాసుల వినియోగంపై ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించారు. అనంతరం అర్బన్ ఫారెస్ట్ పార్క్ లో పిల్లలు ఆడుకునే స్థలం,యోగా షెడ్, వాకింగ్ ట్రాక్,గజెబో,బెంచీలు, హెర్బల్ గార్డెన్,బుద్ధ విగ్రహం,నీటి మధ్యలో ఉండే బ్రిడ్జ్‌ను కలెక్టర్ పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.

**రీల్స్ పోటీలు నిర్వహించి.. విస్తృత ప్రచారం చేయాలి**

అర్బన్ ఫారెస్ట్ పార్క్‌లో పచ్చదనం, సందర్శకుల సౌకర్యార్థం కల్పించిన మౌలిక సదుపాయాలు,అటవీ సంపదపై విస్తృత ప్రచారం కల్పించి, సందర్శకులు వచ్చేలా సామాజిక మాధ్యమాల వేదికగా రీల్స్ పోటీలు నిర్వహించి విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.అందరినీ ఆకర్షించేలా పార్క్‌పై రీల్స్ పోటీలను నిర్వహించాలని,పార్క్‌లోని విశేషాలు అందరికీ తెలిసేలా సృజనాత్మకంగా రీల్స్ రూపొందించి,సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందుతుందన్నారు.రీల్స్ పోటీలలో అత్యుత్తమంగా రీల్స్ రూపొందించిన వారికి నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సబేరా బేగం,డీఎస్పీ నాగేంద్రచారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, డీఏఓ అఫ్జల్ బేగం, హార్టికల్చర్ అధికారి శరత్,డీవైఎస్ఓ రాందాస్,ఏడీ మైన్స్ క్రాంతి,ఎఫ్ఆర్ఓ నాగేశ్వర్ రావు, హరిదాస్ నగర్, పదిర సర్పంచులు నాగరాజు,మణెమ్మ, తహసీల్దార్ సుజాత, ఎంపీడీఓ సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.





# పీవీ నరసింహారావు విగ్రహం ఏర్పాటుకు నిధులు ఇవ్వకుండా అవమానిస్తారా..?

**-కాంగ్రెస్ ద్వంద్వ వైఖరిపై కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఫైర్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ జూన్ 5 :** ప్రభుత్వ నిధులతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తూ, కరీంనగర్ జిల్లా నుండి దేశ ప్రధానిగా ఎదిగి, దేశ గతిని మార్చడంలో, సంస్కరణలో కీలక పాత్ర వహించిన పీవీ నరసింహారావు విగ్రహాన్ని కాంగ్రెస్ సర్కార్ విస్మరించడంపై ఆ పార్టీ ద్వంద్వ నీతి బహిర్గతమైందని బిజెపి పార్లమెంటు కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు. శుక్రవారం రోజున కరీంనగర్లో ఆయన పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్క నాటుతూ మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతో రాజీవ్ విగ్రహం ఏర్పాటు చేసి , కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ, మాజీ ప్రధాని 'పీవీ' కి అవమానం చేసేలా కాంగ్రెస్ వ్యవహరించడంపై ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ ప్రజా ధనంతో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేస్తూ, ఇదే జిల్లా గడ్డపై పుట్టి దేశ ప్రధానిగా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి గట్టెక్కించిన 'భారత రత్న' పి.వి. నరసింహారావు విగ్రహ ఏర్పాటును పక్కన పెట్టడంపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు పై ఉన్న శ్రద్ధ పీవీ నరసింహారావు విగ్రహ ఏర్పాటుపైకాంగ్రెస్ కు ఎందుకు లేదనీ ఆయన తీవ్రంగా మండిపడ్డారు.రాజీవ్ గాంధీ విగ్రహానికి సర్కార్ నిధులు ఇచ్చి.. పివి నరసింహారావు విగ్రహం కోసం సర్కార్ నిధులు ఇవ్వకపోవడంలో ఆంతర్యం, అభ్యంతరం ఏంటని ఆయన ధ్వజమెత్తారు.గాంధీలకు ఒక న్యాయం .. మరొకరి విషయంలో అన్యాయం చేసేలా వ్యవహరించడమే కాంగ్రెస్ సంస్కృతి అన్నారు. కరీంనగర్ జిల్లా నుండి దేశ ప్రధాని స్థాయికి ఎదిగిన పీవీ నరసింహారావుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని, ఇక్కడ పీవీ నరసింహారావు విగ్రహం పెట్టాలని దశాబ్ద కాలంగా డిమాండ్ ఉన్న పట్టించుకోకపోవడంలో ఆంతర్యం ఏంటని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ లో ఒకే కుటుంబానికి చెందిన నాయకుల విగ్రహాలు, స్కీమ్ లకు పేర్లు పెట్టడం పరిపాటిగా మారిందన్నారు. తెలంగాణ ముద్దుబిడ్డ, బహుభాషా కోవిదుడు అయిన పీవీని విస్మరించడం వెనుక కాంగ్రెస్ 'గాంధీ-నెహ్రూ' కుటుంబ భక్తి స్పష్టంగా కనిపిస్తోందని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా వ్యాఖ్యానించారు.. "దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి రక్షించిన సంస్కర్త, కరీంనగర్ జిల్లా ముద్దుబిడ్డ అయిన పీవీ నరసింహారావును విస్మరించి, ప్రభుత్వ ఖర్చుతో రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెట్టడం కాంగ్రెస్ పక్షపాత వైఖరికి నిదర్శనం అని బోయినపల్లి ప్రవీణ్ రావు ఘాటుగా విమర్శించారు.ఇట్టి కార్యక్రమంలో వెస్ట్ జోన్ అధ్యక్షుడు జాడి బాల్రెడ్డి మాటూరు వెంకటస్వామి కాసం సంతోష్ రుద్ర లక్ష్మణ్ సుమంత్ పిట్టల మధు సుగుణాకర్ రెడ్డి రవీందర్ సత్యనారాయణ లక్ష్మారెడ్డి బాలు ఎలిగేటి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# లాసెట్‌లో మెరిసిన మాజీ మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ

**-రాష్ట్రస్థాయిలో 349వ ర్యాంకు సాధించి స్ఫూర్తిగా నిలిచిన తిప్పిరి తిరుపతి**



TG LAWCET- 2026 :: RANK CARD
OSMANIA UNIVERSITY, HYDERABAD

| | | | |
|---|---|---|---|
| Stream | LL.B. 5 YDC | Hall Ticket Number | 22632201608 |
| Candidate's Name | | | |
| Father's Name | | | |
| Mother's Name | GANGAMMA | | |
| Date of Birth | | | |
| Category | | | |
| Special Category | NA | | |
| Gender | MALE | | |
| Local Area | | | |
| Marks in Words | Five - Seven | Marks | 57 |
| Rank in Words | Three - Four - Nine | Rank in Figure | 349 |
| Whether Qualified | QUALIFIED | | |

Note:

Convener

**చురకలు ప్రతినిధి కోరుట్ల జూన్ 05 :** తుపాకీ పట్టిన చేతులే ఇప్పుడు చట్టపుస్తకాలను తిరగేస్తున్నాయి. దశాబ్దాల పాటు అడవుల్లో సాయుధ పోరాటం చేసిన మాజీ మావోయిస్టు అగ్రనేత తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, న్యాయ విద్య వైపు అడుగులు వేస్తూ తెలంగాణ లాసెట్ పరీక్షలో రాష్ట్ర స్థాయిలో 349వ ర్యాంకు సాధించారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇటీవల విడుదల చేసిన లాసెట్ ఫలితాల్లో దేవ్‌జీ 57మార్కులు సాధించి ఈ ప్రతిష్ఠాత్మక ర్యాంకును దక్కించుకున్నారు.దాదాపు నాలుగు దశాబ్దాల పాటు మావోయిస్టు ఉద్యమంలో కీలక బాధ్యతలు నిర్వర్తించిన ఆయన,ఇటీవల జనజీవన స్రవంతిలోకి వచ్చి విద్యాభ్యాసంపై దృష్టి సారించారు. ఉద్యమ పథం నుంచి న్యాయ విద్య వైపు ఒకప్పుడు వ్యవస్థలో మార్పు కోసం ఆయుధం పట్టిన దేవ్‌జీ, ఇప్పుడు చట్టబద్ధమైన మార్గంలో సమాజానికి సేవ చేయాలనే లక్ష్యంతో న్యాయ విద్యను అభ్యసించాలని నిర్ణయించుకున్నారు.పట్టుదలతో చదివి లాసెట్‌లో ఉత్తమ ర్యాంకు సాధించడం ద్వారా తన సంకల్పాన్ని చాటుకున్నారు. 40ఏళ్ల తర్వాత ఇంటర్ పరీక్ష దేవ్‌జీ విద్యాభ్యాసం 1983-85 విద్యాసంవత్సరంలో కోరుట్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న సమయంలోనే ఆగిపోయింది. రాడికల్ స్టూడెంట్ యూనియన్ కార్యకలాపాల్లో పాల్గొంటూ ఉద్యమ బాట పట్టడంతో ఇంటర్ ద్వితీయ సంవత్సరం తెలుగు పరీక్ష రాయలేకపోయారు. న్యాయ విద్య అభ్యసించాలంటే ఇంటర్ పూర్తి చేయాల్సిన అవసరం ఉండటంతో, ఇంటర్ బోర్డు నుంచి ప్రత్యేక అనుమతి పొంది గత మే 12న కోరుట్లలోని మాస్ట్రో జూనియర్ కాలేజీ పరీక్షా కేంద్రంలో ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్ష రాశారు. పేదలకు న్యాయం చేయడమే లక్ష్యం లాసెట్‌లో మంచి ర్యాంకు సాధించిన సందర్భంగా దేవ్‌జీ మాట్లాడుతూ, పేదలు, అణగారిన వర్గాల తరఫున నిలబడి వారికి న్యాయం చేయడమే నా జీవిత ధ్యేయం. అందుకోసం ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కోర్టుల ద్వారా చట్టబద్ధంగా వారికి అండగా నిలవాలనుకుంటున్నాను. ఇన్నాళ్లు అడవుల్లో ఉన్నప్పటికీ చదువుకోవాలనే కోరిక ఎప్పుడూ తగ్గలేదు. ఈ వయసులో మళ్లీ పరీక్షలు రాయడం సరికొత్త అనుభూతిని ఇచ్చింది అని తెలిపారు. 60 ఏళ్లు దాటిన వయసులోనూ పట్టుదలతో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ లాసెట్‌లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించిన దేవ్‌జీని పలువురు ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు అభినందిస్తున్నారు. ఆయన ప్రస్థానం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడుతున్నారు.

## సముద్రా లింగాపూర్ గ్రామపంచాయతీలో

# పర్యావరణ దినోత్సవం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 05 :** గంభీరావుపేట మండలం సముద్ర లింగాపూర్ గ్రామపంచాయతీలో సర్పంచ్ గంగ సాయవ్వ రాజారాం అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కమ్మరిగంగ సాయవ్వ రాజారాం, ఉప సర్పంచ్ రామచంద్రారెడ్డి వార్డు సభ్యులు సెక్రటరీ ప్రవీణ్ పాలక వర్గంతో పాటు గ్రామప్రజలు పాల్గొన్నారు.